ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/



విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell: 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపె ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com





తెలంగాణ కొత్త గవర్నర్ ప్రమాణస్వీకారం.. ఎవరు ఈ జిష్ణుదేవ్ వర్మ..? 2లో



'సీఎం నోటికి ఏదొస్తే అది మాట్లాడుతున్నారు' .. మీడియా ముందు బోరున ఏడ్చిన సబిత 2లో



సింగిల్స్‌కు కిర్రాక్ ఆఫర్ .... హగ్‌కు రూ. 11, ముద్దుకు 110 ....ఎక్కడంటే...? 3లో



కులం వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఫైర్.. ప్రధాని మోదీపై ఫిర్యాదు 3లో

# బీఆర్ఎస్ సభ్యుల నిరసన మధ్యే బిల్లుకు ఆమోదం



- సభలో సబిత, రేవంత్ అక్కాతమ్ముళ్ల లొల్లి..!..
- ఒక్క సారిగా వేడెక్కిన అసెంబ్లీ...

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 31:** ద్రవ్యవినిమయ బిల్లుపై బుధవారం మొదలైన శాసనసభ చర్చలు రసవత్తరంగా సాగాయి. అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాలకు దారి తీశాయి. విపక్ష సభ్యుల ప్రశ్నలపై, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. బీఆర్ఎస్?పార్టీ నేతల ఆందోళన నిరసన మధ్యే బిల్లుకు ఆమోదం తెలపగా, సభ రేపటికి వాయిదా వేస్తున్నట్లు సభాపతి ప్రసాద్ కుమార్ ప్రకటించారు.

అంతకుముందు ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ వాడివేడిగా సాగింది. ఉద్యోగాలు, మూసీ సుందరీకరణపై మాజీమంత్రి కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలకు దిగగా, మంత్రులు దీటుగా తిప్పికొట్టారు. రేవంత్ సర్కార్ కొత్తగా ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని కేటీఆర్ ఆరోపించగా, పదేళ్లలో మీరేం చేశారంటూ అమాత్యులు బదులిచ్చారు. మూసీ సుందరీకరణపైనా మాటల యుద్ధం కొనసాగింది.

ఒక్క ఉద్యోగం ఇచ్చినట్టు నిరూపిస్తే, వెంటనే రాజీనామా చేస్తా : ఎన్నికల హామీలను కాంగ్రెస్ సర్కార్ విస్మరిస్తోందని, బీఆర్ఎస్? వర్కింగ్? ప్రెసిడెంట్? కేటీఆర్? ఆరోపించారు. ప్రభుత్వం గ్యారంటీల పేరుతో, గారడీలు చేస్తోందన్న ఆయన హామీలు కొండంత, బడ్జెట్‌లో నిధులు గోరంత అని దుయ్యబట్టారు. రేవంత్ ప్రభుత్వం వచ్చాక కొత్తగా ఒక్క ఉద్యోగం ఇచ్చినట్టు నిరూపిస్తే, వెంటనే తాను రాజీనామా చేసి రాజకీయ సన్యాసం తీసుకుంటానని కేటీఆర్ సవాల్ చేశారు. ఈ వ్యాఖ్యలపై మండిపడిన మంత్రి సీతక్క, పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఆ ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.

మూసీ సుందరీకరణ విషయంలో ప్రభుత్వం అంచనాలు భారీగా పెంచిందని కేటీఆర్? విమర్శించగా, డీపీఆర్? పూర్తి కాకుండానే తప్పుడు ఆరోపణలు ఎలా చేస్తారని మంత్రులు మండిపడ్డారు. ఎన్నికల హామీలను అమలు చేయాలన్న కేటీఆర్?, బకాయిలను విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరిస్తే కలిసి వస్తామని పేర్కొన్నారు. అంతకుముందు కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించిన ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు, తమ మేనిఫెస్టోను కాపీ కొట్టే గతంలో బీఆర్ఎస్? పార్టీ అధికారంలోకి వచ్చిందని గట్టి కౌంటరిచ్చారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత గులాబీ పార్టీకి లేదని తిప్పికొట్టారు.



## సభలో అక్కాత మ్ముళ్ల లొల్లి!

### ఒక్కసారిగా వేడెక్కిన అసెంబ్లీ

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 31:** 'వెనకున్న అక్కలను నమ్మొద్దు'. కొన్నాళ్ల పాటు ఈ డైలాగ్‌పై చర్చ రచ్చ ఆగదేమో. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మధ్య జరిగిన ఈ డైలాగ్ వార్.. తెలుగు రాష్ట్రాల్లోనే హాట్ టాపిక్‌గా మారింది. ఇంతకీ, సీఎం ఎందుకలా అన్నారు, దానికి సబిత ఎలా రియాక్ట్ అయ్యారు? ఎందుకు టార్గెట్ చేశావని అక్క కంటతడి పెట్టింది. అక్క ఏం చేసిందంటే.. అంటూ అధికార పార్టీ సభ్యుల అటాక్‌కు దిగారు.
ఈ పదేళ్లలో ఇలాంటి వాదులాట జరగడం బహుశా ఇదే మొదటిసారేమో. సీఎం రేవంత్‌రెడ్డి ఎవరి పేరు ప్రస్తావించకుండా అసెంబ్లీలో అన్న ఒకే ఒక్క మాటకు సభలో అలజడి రేగింది. ఆ మాటేంటంటే.. వెనకున్న అక్కలను నమ్మొద్దు, నమ్మితే బతుకు జూబ్లీ బస్టాండే..! బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సూచించారో, ఒక సహచరుడిగా చిన్న హెచ్చరిక చేశారో గానీ.. అసెంబ్లీ ఒక్కసారిగా వేడెక్కింది.

సీఎం రేవంత్‌రెడ్డి స్టేట్‌మెంట్‌తో బీఆర్ఎస్ సభ్యులు ఊగిపోయారు. సభను ఆర్డర్‌లో పెట్టడానికి స్పీకర్ చాలా కష్టపడాల్సి వచ్చింది. ఓవైపు బీఆర్ఎస్ సభ్యుల అభ్యంతరాలు.. మరోవైపు అధికారపక్షం నుంచి వాటికి సమాధానాలు. వెరసి.. తెలంగాణ అసెంబ్లీలో ఈ దశాబ్దకాలంలో కనిపించని ఓ భిన్న వాతావరణం ఆవహించింది. ముఖ్యంగా మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి కంటతడి పెట్టుకుంటూ మాట్లాడ్డం, ఇరువైపుల సభ్యులు లేచి నినాదాలు చేయడంతో ఏకంగా సభనే వాయిదా వేయాల్సి వచ్చింది.

## రేవంత్ ఒకప్పుడు నాకు బెస్ట్ ఫ్రెండ్ ...కానీ..!

### అసెంబ్లీలో కేటీఆర్ కీలక కామెంట్స్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 31: అసెంబ్లీ సమవేశాలు కొనసాగుతున్నాయి. అయితే.. బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంగ్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ఏకవచనంతో సంబోధించడంపై అధికార పక్ష ఎమ్మెల్యేలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో.. కేటీఆర్ తన మాటలను వెనక్కి తీసుకున్నారు. రేవంత్ రెడ్డి తనకు మంచి మిత్రుడని, 18 ఏళ్ల నుంచి తెలుసు అని ఆయన వ్యాఖ్యానించారు. కానీ.. గత పదేళ్లుగా మా మధ్య సత్సంబంధాలు దెబ్బతిన్నాయని, చిన్న వయసులోనే సీఎం అయ్యారు. ఆయన అదృష్టవంతుడు అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అయితే.. ఇదిలా ఉంటే.. గత పది సంవత్సరాల్లో ఏం మంచి జరిగిందో చెబుదామంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కేసీఆర్ ఫోబియా పట్టుకుందని ఆయన సెటైర్ వేశారు. మాట్లాడితే కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామని అంటున్నారని, చేరిపేయలేని, తుడిపేయలేని, దాచెయ్యలేని ఆనవాళ్లు కేసీఆర్ ఆనవాళ్లు అని ఆయన వ్యాఖ్యానించారు. ఎలా చెరిపేస్తారు కేసీఆర్ ఆనవాళ్లను అని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు.

## చాలా మంది రైతులకు రుణ మాఫీ జరగలేదు: కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 31: చాలా మంది రైతులకు రుణ మాఫీ జరగలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. మండలాల వారీగా, గ్రామాల వారీగా ప్రజలకి , రైతులకు సీఎం ,కాంగ్రెస్ ప్రభుత్వం వివరణ ఇవ్వాలని, ఎందుకు రుణమాఫీ కాలేదో చెప్పాలని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. భవిష్యత్ లో చాలా మంది రైతులకు బ్యాంక్ లు రుణాలిచ్చే పరిస్థితి లేదని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. లక్షలాది రూపాయలతో రేవంత్ రెడ్డి ప్రచారం చేసుకుంటున్నారు. వేలాది లీటరులతో పాలాభిషేకం చేయించుకు ంటున్నారని, కౌలు రైతులకు, రైతు కూలీలకు డబ్బులు ఇస్తామని చెప్పారని ఆయన అన్నారు. రైతులకు పంట బొనస్ ఇవ్వలేదని, ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ నైజం ఆ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని ఆయన కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు.




## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం: కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 29: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు సిఫారసుతో పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.16లక్షల50 వేల విలువగల చెక్కులను ఆమె అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు..

## తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

### బాలికపై రేప్ కేసులో నిందితుడికి ఉరి శిక్ష



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 29: తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బాలికపై అత్యాచారం కేసులో దోషికి ఉరి శిక్ష విధిస్తూ బుధవారం తీర్పు చెప్పింది. 2018లో నార్సింగిలో నాలుగున్నరేళ్ల బాలికపై దినేష్ అనే యువకుడు అతి దారుణంగా అత్యాచారం చేసి, ఆపై హత్య చేశాడు. ఈ కేసులో 2021లోనే రంగారెడ్డి కోర్టు దోషికి ఉరిశిక్ష విధించింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ నిందితుడు హైకోర్టును ఆశ్రయించాడు. ఇవాళ ఆ పిటిషన్‌పై విచారణ జరగ్గా.. రంగారెడ్డి కోర్టు తీర్పును రాష్ట్ర హైకోర్టు సమర్థించింది. కాగా..బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన యువకుడు సెంట్రింగ్ పనిచేసే కార్మికుడిగా పోలీసులు గుర్తించారు.



బోనాల జాతర వేడుకల్లో భాగంగా బుధవారం బీజేపీ నేత డాక్టర్ మాధవి లత అంబర్‌పేట్ మహంకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు అచ్చిని రమేశ్ తో పాటు పలువురు బీజేపీ నేతలు ఆమెను ఘనంగా సన్మానించారు.

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 29**

## ఢిల్లీ లిక్కర్ కేసు... కవిత ఛార్జ్ షీట్ పై మరో సారి వాయిదా..



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 31: ఢిల్లీలో జరిగిన లిక్కర్ స్కామ్ లో భాగంగా కవితనే కీలక సూత్రధారి అని ఆరోపించిన సీబీఐ.. ఆమ్ ఆద్మీ పార్టీకి 100 కోట్ల ముడుపులు, లిక్కర్ పాలసీ రూపకల్పన, సౌత్ గ్రూప్ నుంచి డబ్బులను సమకూర్చడం లాంటి పనులు చేసిందని తెలిపింది. ఇలా ప్రతిదీ కవిత కనుసన్నల్లోనే జరిగాయని., ఈ కేసులో ఇప్పటికే పలు మార్లు కవిత బెయిల్ కోసం పిటిషన్లు దాఖలు చేయగా.. సాక్షులుగా ఉన్నవారిని ప్రలోభాలకు గురిచేసే అవకాశం ఉండడం పట్ల ఈడీ, సీబీఐ ఆరోపించడంతో న్యాయస్థానం కవిత పిటిషన్లను కొట్టి వేసి ఆమె కస్టడీని పొడిగిస్తూ వస్తోన్న విషయం అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో రౌస్ అవెన్యూ స్పెషల్ కోర్టులో బుధవారం లిక్కర్ కేసు విచారణ జరిగింది. లిక్కర్ కేసులో సీబిఐ దాఖలు చేసిన ఛార్జ్ షీట్ పై విచారణ న్యాముర్తులు చేపట్టనున్నారు. బుధవారవ కవిత తోపాటూ ఇతర నిందితులను వర్చువల్ గా కోర్టులో తీహార్ జైలు అధికారులు హాజరు పపరిచారు. ఈ కేసును జడ్జి కావేరి భవేజా విచారణ జరపనున్నారు. సీబిఐ కేసులో 17 గా కవిత ఉంది. సీబిఐ ఛార్జ్ షీట్ ను స్క్రూటినీ చేసేందుకు కొంత సమయం కావాలని కవిత తరపు న్యాయవాది కోరారు. దానికి ఇప్పటికే సమయం ఇచ్చామన్న జడ్జి కావేరి బవేజా అన్నారు. దింతో కేసు తదుపరి విచారణను ఆగస్ట్ 9 కి వాయిదా వేశారు.



బాగ్ అంబర్ పేట డివిజన్ బీజేపీ అధ్యక్షుడు చుక్కా జగన్ ఆధ్వర్యంలో ఇంద్రప్రస్థ కాలనీ కమ్యూనిటీ హాల్లో డివిజన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు డాక్టర్ ఎన్. గౌతమ్ రావు తో పాటు పలువురు నాయకులతో కలసి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్ హాజరై మాట్లాడారు...

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 29**

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/



## కదులుతున్న బస్సులో మహిళపై రేప్ కేసు ...ఇద్దరు డ్రైవర్లు అరెస్టు

ఇయ్యాల్టి న్యూస్, క్రైం, జూలై 31: కదులుతున్న బస్సులో మహిళపై అత్యాచారం చేసిన ఘటనలో ఇద్దరు బస్సు డ్రైవర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. నిర్మల్ జిల్లా నుంచి ప్రకాశం వెళ్తున్న మహిళపై, డ్రైవర్ నోట్లో గుడ్డలు కుక్కి అత్యాచారం చేశాడని డయల్ 100ద్వారా బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. నెల్లూరుకి చెందిన ఈర్ల కృష్ణ బాబు, ప్రకాశం జిల్లాకు చెందిన సిద్ధయ్య అనే ఇద్దరు డ్రైవర్లు బస్సులో ఉన్నారు. రాత్రి భోజనం తరువాత సిద్ధయ్య బస్సు నడుపుతుండగా, మరో డ్రైవర్ కృష్ణబాబు బాధితురాలిని రేప్ చేశాడు. బాధితురాలు తన కూమార్తెతో కలిసి ప్రయాణం చేసేందుంకు ఒక బెర్త్ బుక్ చేసుకుంది. ఇద్దరికి ఒక బెర్త్‌లో ఇబ్బంది ఉంటుందని వెనకాల ఉన్న బెర్త్‌లోకి వెళ్లాలని సిద్ధయ్య సూచించాడు. మహిళ నిద్రలోకి జారుకున్నాక అఘాయిత్యానికి పాల్పడినట్లు డీసీపీ బాలస్వామి వెల్లడించారు.




## తెలంగాణ కొత్త గవర్నర్ ప్రమాణస్వీకారం.. ఎవరు ఈ జిష్ణుదేవ్ వర్మ..?




ఇయ్యాల్టి న్యూస్,హైదరాబాద్ , జూలై 31: తెలంగాణ గర్నవర్ గా జిష్ణుదేవ్ వర్మ ఈ రోజు ప్రమాణస్వీకారం చేశారు.. రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే.. టీజీ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మతో ప్రమాణస్వీకారం చేయించారు.. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. ఆ తర్వాత కొత్త గవర్నర్‌కు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు గర్నవర్ జిష్ణుదేవ్ వర్మ.

ఇకపోతే 1957 ఆగస్టు 15న స్వా తంత్ర దినోత్సవం రోజున జన్మించిన జిష్ణుదేవ్ వర్మ.. 2018 నుండి 2023 వరకూ త్రిపుర రాష్ట్ర డిప్యూటీ సీఎంగా పని చేశారు. అంతేకాకుండా గతంలో బాడ్మింటన్ అసోషియేషన్ ఆఫ్ ఇండియాకు కూడా అధ్యక్షుడిగా వ్యవహరించారు. జిష్ణుదేవ్ వర్మ త్రిపుర రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి. ఆయన 1990లో రామ జన్మభూమి ఉద్యమ సమయంలో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో పార్టీలో చేరారు. ఈ క్రమంలోనే.. 1993లో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కూడా నియమితులయ్యారు. బీజేపీ సీనియర్ నేతగా పార్టీలో పలు పదవుల్లో తనదైన పాత్ర పోషించారు. ఇక అప్పటి నుంచి ఆ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ రాబాదంతో.. త్రిపుర ప్రభుత్వంలో ఆయన మంత్రిగా విద్యుత్, గ్రామీణాభి వృద్ధి, పంచాయితీ రాజ్, ఆర్థిక, ప్రణాళిక, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ శాఖల బాధ్యతలను నిర్వహించారు.

2018– 2023 కాలంలో త్రిపురలో 25 ఏళ్ల సుదీర్ఘ సీపీఎం పాలనను కూల్చివేసిన బీజేపీ నేతృత్వంలోని మొదటి ప్రభుత్వంలో జిష్ణు దేవ్ వర్మ డిప్యూటీ సీఎంగా పని చేశారు.. అయితే, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో.. తన సొంత నియోజకవర్గం చరిలంలో తిప్రహా ఇండిజినస్ పీపుల్స్ రీజనల్ అలయన్స్ అభ్యర్థి ప్రద్యోత్ కిషోర్ దెబ్బర్మన్ చేతిలో జిష్ణు దేవ్ వర్మ ఓటమిపాలయ్యారు.. పార్టీ, ప్రభుత్వంలో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన.. రచయిత కూడా.. "వ్యూస్, రివ్యూస్ అండ్ మై పోయమ్స్" అనే పేరుతో ఓ పుస్తకాన్ని సైతం ప్రచురించారు. ఇక, ఈ నెల 27వ తేదీన జిష్ణు దేవ్ వర్మను తెలంగాణ మూడో గవర్నర్‌గా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించిన విషయం విదితమే కాగా.. ఈ రోజు ఆయన ప్రమాణస్వీకారం చేశారు.

## మహిళలు, చిన్నారుల భద్రత కోసం రూ.13,412 కోట్లు ఖర్చు



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 31: దేశంలోని మహిళల భద్రత కోసం వివిధ పథకాలు, కార్యక్రమాల కింద రూ.13,412 కోట్లు ఖర్చు చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. మహిళా భద్రతా పథకాల కింద మహిళలు, పిల్లలపై లైంగిక వేధింపుల కేసులను నిర్వహించే పరిశోధకులతోపాటు ప్రాసిక్యూటర్ల సామర్థ్యం పెంపొందించేందుకు శిక్షణ ఇచ్చే నిబంధన ఉందా? ఏయే కార్యక్రమాలు అమలు చేస్తున్నారంటూ ఎంపీ నీరజ్ శేఖర్ అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ బదులిచ్చారు. ప్రధానమంత్రి ఆదేశాల మేరకు హోం మంత్రి ఆధ్వర్యంలో మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఆ వివరాలను సభలో వివరించారు. ఇంటర్ ఆపరేబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టం కోసం రూ.3375 కోట్లు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ కోసం రూ.531.24 కోట్లు, స్కీం ఫర్ మోడర్నైజేషన్ ఆఫ్ ఫోరెన్సిక్ కోసం రూ.280 కోట్లు, జైళ్ల ఆధునీకరణ కోసం రూ.950 కోట్లు, రాష్ట్ర సైన్స్ ఫోరెన్సిక్ లాబరేటరీల పటిష్టత కోసం రూ.106.75 కోట్లు, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీలు, ఫోరెన్సిక్ డేటా సెంటర్, 6 సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీల ఆధునీకరణకు రూ.354.25 కోట్లు, సేఫ్ సిటీ ప్రాజెక్ట్ కోసం రూ.2840 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.

## స్పా ముసుగులో గలీజు పనులు..ఉక్కుపాదం మోపిన ఏపీ పోలీసులు



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 31: విశాఖలో స్పా ముసుగులో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. దీంతో పోలీసులు తనిఖీలు చేశారు. మొత్తం 71 స్పా సెంటర్లలో సోదాలు చేపట్టారు. 21 స్పా సెంటర్లలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించారు. 2 స్పా సెంటర్లను సీజ్ చేశారు. స్పా సెంటర్లలో డ్రగ్స్, గంజాయి వినియోగం జరుగుతున్నట్లు వచ్చిన సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ద్వారకానగర్‌లోని కాక్ టైల్ తాయ్ స్పాతో పాటు నిర్విన్ డే స్పాను సీజ్ చేశారు. మరో 21 స్పాలకు నోటీసులు జారీ చేశారు. నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించారు. ఈ స్పాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు పోలీసులు రెడీ అవుతున్నారు. కాగా విశాఖ పరిధిలో 200లకు పైగా తాయ్ స్పాలతో పాటు సాధారణ మసాజ్ సెంటర్లు ఉన్నాయి. విశాఖకు వచ్చే పర్యాటకులు, కార్పొరేట్ అవసరాలకు వచ్చిన వారినే టార్గెట్ చేస్తున్నారు. క్రాస్ మసాజులతో పాటు అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వెల్‌నెస్ సెంటర్ల పేరుతో మసాజ్ కేంద్రాలు నడుపుతున్నారు. పోలీసుల సోదాల్లో ఆరుగురు మహిళలతో పాటు పలువురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విశాఖలో మరిన్ని తనిఖీలు నిర్వహిస్తామని పోలీసులు హెచ్చరించారు.

## పిఠాపురం మహారాజా మేనకోడలు, కుమారుల ఆవేదన..

## స్పందించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 31: పిఠాపురం మహారాజా వారసులకు చెందిన ఆస్తుల కబ్జాపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. వెంటనే విచారణ చేయాలని కలెక్టర్, ఆర్డీవోకు ఆదేశాలు జారీ చేశారు. వివాదంలో ఉన్న ఇంటికి వెళ్లి ఆర్డీవో కిషోర్ విచారణ చేపట్టారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ఇక్కడికి వచ్చామని.. ఈ ఆస్తికి సంబంధించి వివాదం కోర్టు పరిధిలో ఉందని.. ప్రస్తుతం ఉన్న జడ్జిమెంట్ ప్రకారం ఈ ప్రాపర్టీ చంద్రలేఖ కుటుంబానికి చెందినదని.. శాఖా పరంగా విచారణ చేస్తున్నామని వెల్లడించారు. ఆస్తి తమదని చెప్తే సరిపోదు దానికి తగ్గట్లుగా డాక్యుమెంట్స్ ఉండాలన్నారు. ఫైనల్ జడ్జిమెంట్ ప్రకారం ఆస్తి ఎవరిదైతే వారికే చెందుతుందనన్న ఆర్డీవో కిషోర్ స్పష్టం చేశారు. ఈ ఇంట్లో 50 ఏళ్లుగా ఉంటున్నామని పిఠాపురం మహరాజా కుటుంబ సభ్యులు వెల్లడించారు. మాపై దాడి చేసి కొట్టి బయటికి పంపించేశారని.. సామానులు బయటకు విసిరేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే మా పైనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామన్నారని చెప్పుకొచ్చారు. ఆస్తి తనదని చెబుతున్న లక్ష్మి డాక్యుమెంట్స్ తీసుకుని వస్తే ఇల్లు వదిలేస్తామని వారు వెల్లడించారు. ఆమె టీడీపీలో యాక్టివ్‌గా తిరుగుతుందని.. వారసత్వ హక్కుగా వచ్చిన ఆస్తి కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. అధికారులు ఎంక్వయిరీ చేసి ఎవరిది అయితే వారికి ఈ ఇంటిని అప్పగించాలని కోరారు.



## ఏపీ మందుబాబులకు గుడ్ న్యూస్..సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం




ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 31: ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. ఈక్రమంలో సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధిపై పత్యేక ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం సీఎం చంద్రబాబు పరిశ్రమలు, ఎక్సైజ్ శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో మద్యం కొత్త విధానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సర్కార్ దృష్టి పెట్టింది. వైసీపీ ప్రభుత్వంలో మద్యం కుంభకోణం జరిగినట్లు గుర్తించిన కూటమి ప్రభుత్వం నూతన మద్యం విధానం అమలు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే లిక్కర్ పాలసీ పై ప్రాథమిక ప్రతిపాదనలను ఎక్సైజ్ శాఖ రూపొందించింది. అబ్కారీ శాఖ ప్రతిపాదనలపై నేడు (బుధవారం) ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం విధానం అమల్లోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం మద్యం విధానం సెప్టెంబర్ చివరి నాటికి ముగియనుంది. లిక్కర్ బాటిల్స్‌కు నకిలీ హోలోగ్రాం సీల్ విషయంపై కూడా సమావేశంలో చర్చించారు.

## నగర శివార్లలో రేవ్ పార్టీ కలకలం.. వివాదంలో బిగ్‌బాస్ ఫేమ్ మెహబూబ్ షేక్..!



ఇయ్యాల్టి న్యూస్, క్రైం,, జూలై 31: రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రేవ్ పార్టీలపై పోలీస్ డిపార్ట్‌మెంట్ ఫుల్ ఫోకస్ పెట్టింది. యువతకు డ్రగ్స్‌కు బానిసలు అవుతోన్న వేళ క్లబ్బులు, పబ్బులపై టాస్క్‌ఫోర్స్, ఎక్సైజ్ పోలీసులు, నార్కొటిక్ బ్యూరో ఎప్పటికప్పుడు మెరుపు దాడులు చేస్తూ మత్తు పదార్థాలు సేవించిన వారిపై, యాజమాన్యాలపై కేసులు నమోదు చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా, ఘట్కేసర్ మండల పరిధిలోని అంకుషాపూర్ గ్రామంలో ది కాంటినెంటల్ రిసార్ట్స్‌పై జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్, ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు ఆకస్మిక దాడులు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఈ దాడుల్లో బిగ్‌బాస్ ఫేం మహబూబ్ షేక్, తమ్ముడు షేక్ సుభాన్, స్నేహితుడు కోలా సుధీర్ కుమార్ అడ్డంగా దొరికినట్లుగా తెలుస్తోంది. అతడి పుట్టిన రోజు సందర్భంగా రిసార్ట్‌లో రేవ్ పార్టీ నిర్వహించారని, ఆ పార్టీకి బుల్లితెర నటులు, సెలబ్రిటీలు కూడా హాజరయ్యారని సమాచారం. విషయం తెలుసుకున్న జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ బృందం, ఘట్కేసర్ ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా కాంటినెంటల్ రిసార్ట్స్‌పై మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో అనుమతి లేకుండా విక్రయిస్తున్న మద్యం బాటిళ్ల ఎక్సైజ్ పోలీసులు సీజ్ చేశారు. అనంతరం బిగ్‌బాస్ ఫేమ్ మహబూబ్ షేక్ సోదరుడు షేక్ సుభాన్, స్నేహితుడు కోలా సుధీర్ కుమార్, రిసార్ట్స్ మేనేజర్, ఈవెంట్ ఆర్గనైజర్‌పై కూడా కేసు నమోదు చేసినట్లుగా పోలీసులు తెలిపారు.

## ఏపీ సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 31: రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, తీసుకురావాల్సిన కొత్త పాలసీలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్షించారు. గత పదేళ్ల కాలంలో పెట్టుబడుల కోసం వివిధ సందర్భాల్లో చేసుకున్న ఒప్పందాలు, వాటి ప్రస్తుత పరిస్థితిపై అధికారులతో సీఎం చర్చించారు. తెలుగుదేశం ప్రభుత్వం గతంలో అధికారంలో ఉన్న సమయంలో రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకోగా.. తర్వాత వచ్చిన ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా పారిశ్రామిక వేత్తలు వెనక్కి వెళ్లిపోయారని సీఎం చంద్రబాబు అన్నారు. పారిశ్రామిక వేత్తలను ఇబ్బందులు పెట్టడం, రాజకీయ వేధింపులకు గురిచేయడంతో చాలా కంపెనీలు పెట్టుబడుల ఒప్పందాలను రద్దు చేసుకున్నాయని.. కొత్త కంపెనీలు కూడా రాలేదని సీఎం అన్నారు. మళ్లీ పారిశ్రామిక వేత్తల్లో నమ్మకం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.



## 'సీఎం నోటికి ఏదొస్తే అది మాట్లాడుతున్నారు' ..మీడియా ముందు బోరున ఏడ్చిన సబిత ఇంద్రారెడ్డి

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 31: –శాసన సభలో ఏం జరిగిందో ప్రజలందరూ చూశారని, మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శాసనసభలో కేటీఆర్ ప్రతి అంశాన్ని కూలంకషంగా వివరించే ప్రయత్నం చేశారని, కేటీఆర్ ప్రసంగం నుంచి దృష్టి మళ్లించేందుకు రేవంత్‌రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారని సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. రేవంత్‌రెడ్డికి మహిళలు అంటే గౌరవం లేదని, సోనియా మొదలు సబిత వరకు అందరిపై సీఎం ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అక్కలను నమ్ముకుంటే ముంచుతారని, జూబ్లీ బస్టాండ్ అవుతుందని సీఎం రేవంత్




అసెంబ్లీలో? వ్యాఖ్యానించారని సబిత వాపోయారు. రేవంత్ కాంగ్రెస్‌లోకి రాకముందే హస్తం పార్టీకి తాము సేవలందించామని సబిత ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. భుజాన జెండా వేసుకుని కాంగ్రెస్ కోసం కష్టపడ్డామని, కాంగ్రెస్ అధికారంలోకి రావాలని తాను, సునీత కోరుకున్నట్లు ఆమె తెలిపారు. తాను, సునీత పార్టీకి మోసం చేశామని రేవంత్ మాట్లాడారని, రేవంత్‌ను కాంగ్రెస్‌లోకి రావాలని కోరడమే తాను చేసిన తప్పని ఆమె తెలిపారు.

ఇయ్యాలి NEWS Local 2 Global
https://epaper.eyyaltynews.com/
గురువారం 01 ఆగస్టు 2024


# గరిష్ఠాలకు చేరువలో...ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 31: భారత స్టాక్ మార్కెట్ బుధవారం లాభాలతో కళకళలాడింది. ట్రేడింగ్ ఆరంభం నుంచే ఆశాజనకంగా కొనసాగిన స్టాక్ మార్కెట్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ జీవనకాల గరిష్ఠాలకు చేరువలో ముగిశాయి. సెన్సెక్స్ 285 పాయింట్ల లాభంతో 81,741 వద్ద స్థిరపడగా... నిఫ్టీ 93 పాయింట్ల లాభంతో 24,951 వద్ద ముగిసింది. సెనెక్స్ జీవనకాల గరిష్ఠం 81,908 కాగా... నిఫ్టీ జీవనకాల గరిష్ఠం 24,999. ట్రేడింగ్ లో జేఎస్ డబ్ల్యూ స్టీల్, ఏషియన్ పెయింట్స్, మారుతి సుజుకి, ఎన్టీపీసీ, భారతి ఎయిర్ టెల్, ఐటీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభాల బాటలో పయనించాయి. రిలయన్స్, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టపోయాయి. మొత్తంమ్మీద ఆటోమొబైల్, ఐటీ, ఆర్థిక సేవల రంగం, ఫార్మా, ఎఫ్ఎంసీజీ, మెటల్ కంపెనీల షేర్లు లాభపడ్డాయి.




## కులం వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఫైర్.. ప్రధాని మోదీపై ఫిర్యాదు



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , జూలై 31: లోక్‌సభ వేదికగా బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ చేసిన 'కులం' వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు భగ్గుమంటున్నాయి. రాహుల్ గాంధీని కులగణన డిమాండ్‌ని ఉద్దేశించి ఆయన వ్యాఖ్యలు చేయడంపై కాంగ్రెస్‌తో పాటు దాని మిత్ర పక్షాలు బీజేపీని విమర్శిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఈ వ్యాఖ్యలు చేసిన అనురాగ్ ఠాకూర్‌కి ప్రధాని నరేంద్రమోడీ మద్దతుగా నిలిచారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీపై కాంగ్రెస్ సభహక్కుల ఉల్లంఘన ఫిర్యాదును చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ ఎంపీ చరణ్‌జిత్ సింగ్ చన్నీ లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కి ఫిర్యాదు చేశారు.ఠాకూర్ చేసిన "కొన్ని అభ్యంతరకరమైన వ్యాఖ్యలను" సభ కార్యకలాపాల నుండి తొలగించినట్లు చన్నీ తన లేఖలో పేర్కొన్నారు. అయితే ఈ తొలగించబడిన ప్రసంగాన్ని ప్రధాని మోడీ ఎక్స్‌లో ట్వీట్ చేశారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రధాని మోడీ ఠాకూర్ వ్యాఖ్యల్ని ఎక్స్ వేదిగా పోస్ట్ చేసి, ఇవి తప్పకవినాల్సిన వాస్తవాలు, ఇండీ కూటమి దర్టీ రాజకీయాలను బట్టబయటు చేసిందని వ్యాఖ్యానించారు.


## "ముద్దు" వివాదంలో ఫ్రెంచ్ అధ్యక్షుడు.. క్రీడా మంత్రి, మక్రాన్ కిస్‌పై రగడ

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 31: ఫ్రాన్స్ పారిస్ వేదికగా ఒలింపిక్స్ - 2024 గేమ్స్ అట్టహాసంగా మొదలయ్యాయి. అయితే, ఈ ఒలింపిక్స్‌కి ముందు ఫ్రాన్స్ వ్యాప్తంగా విద్రోహులు రెచ్చిపోయారు. విశ్వ క్రీడలకు విఘాతం కలిగించేలా ఫ్రాన్స్ హైస్పీడ్ రైల్ సిస్టమ్‌పై దాడి చేశారు. కేబుళ్లను, రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థను తలగబెట్టారు. ఒలింపిక్స్ మొదలుకావడానికి కొన్ని రోజుల ముందు ఈ ఘటనలు చోటు చేసుకుంది. రైల్ వ్యవస్థ దెబ్బతినడం వల్ల పారిస్ నగరంలో పాటు పలు ప్రాంతాల్లో లక్షల మంది ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ తర్వాత ఇంటర్నెట్, టెలిఫోన్ వ్యవస్థపై కూడా నిరసనకారులు దాడులకు తెగబడ్డారు. ఇలా గందరగోళాల మధ్య ఒలింపిక్స్ గేమ్స్‌ని ఫ్రాన్స్ నిర్వహిస్తోంది. ఇదిలా ఉంటే, ప్రస్తుతం ఇమాన్యుయేల్ మక్రాన్ "ముద్దు" వివాదంలో ఇరుక్కున్నారు. ఒలింపిక్స్ ప్రారంభోత్సవం సందర్భంగా ఫ్రెంచ్ క్రీడా మంత్రి అమేలీ ఓడియా-కాస్టెరాని ముద్దు పెట్టుకోవడం వివాదాస్పదమైంది. అధ్యక్షుడు మక్రాన్ మెడపై చేయి వేసి కిస్ చేసిన ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో దుమారానికి దారి తీసింది. కాస్టెరా, మక్రాన్‌ని చెవి కింద ముద్దు పెట్టుకునే సమయంలో, అతడి మెడపై చేయి వేసినట్లు ఫోటోలు చూపిస్తున్నాయి.



## ఇది అత్యంత బాధాకరమైన విపత్తు.. వయనాడ్ విలయంపై సీఎం పినరయి విజయన్

ఇయ్యాల్టి న్యూస్, కేరళ, జూలై 31: వయనాడ్ లో కొండచరియలు విరిగిపడిన ప్రాంతంలో సహాయక చర్యలు పూర్తి స్థాయిలో కొనసాగుతున్నాయని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. ఇప్పటి వరకూ 144 మృతదేహాలను వెలికి తీసినట్లు ప్రకటించారు. కొండచరియలు విరిగిపడిన ఘటనపై సీఎం మాట్లాడారు. ఇది ఊహించని, చాలా బాధాకరమైన విపత్తు అని పేర్కొన్నారు. 'వయనాడ్‌లో సహాయక చర్యలు పూర్తి స్థాయిలో కొనసాగుతున్నాయి. ఇది ఊహించని, అత్యంత బాధాకరమైన విపత్తు. రెస్క్యూ బృందాలు ఇప్పటి వరకూ 144 మృతదేహాలను వెలికితీశారు. అందులో 79 మంది పురుషులు, 64 మంది మహిళలు ఉన్నారు. ఇంకా 191 మంది గల్లంతయ్యారు. వారి కోసం గాలింపు ప్రయత్నాలు సాగుతున్నాయి. విపత్తు ప్రాంతం నుండి వీలైనంత ఎక్కువ మందిని తరలించేందుకు రెస్క్యూ టీమ్ శ్రమిస్తోంది. రక్షించిన వారికి అవసరమైన వైద్య చికిత్సను అందిస్తున్నాం' అని సీఎం పినరయి విజయన్ తెలిపారు.



## ప్రధాని మోదీతో కర్ణాటక డిప్యూటీ సీఎం శివకుమార్ భేటీ



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , జూలై 31: ఢిల్లీలో ప్రధాని మోదీని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే.శివకుమార్ కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధానితో చర్చించారు. అనంతరం శివకుమార్ మీడియాతో మాట్లాడారు. కర్ణాటకకు కేంద్ర బడ్జెట్‌లో నిధులు ప్రకటించకపోవడంతో బుధవారం ప్రధాని నరేంద్ర మోడీని కలిసినట్లు తెలిపారు. బెంగళూరు నగరంలో చేపట్టబోయే కొత్త ప్రాజెక్టులకు గ్రాంట్లు అందించాలని ప్రధానిని కోరినట్లు పేర్కొన్నారు. నీటిపారుదల, నీటి రంగాలకు నిధులు కేటాయించలేదన్నారు. అయితే బెంగళూరు ప్రాజెక్టులకు మద్దతు ఇస్తామని ప్రధాని హామీ ఇచ్చారని చెప్పారు.


## సింగిల్స్‌కు కిర్రాక్ ఆఫర్....హగ్‌కు రూ.11, ముద్దుకు 110....ఎక్కడంటే...?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్,జూలై 31: ప్రస్తుతం చైనాలో ఓ కొత్త ట్రెండ్ నడుస్తోంది. అదికూడా ఒంటరిగా ఉన్న అబ్బాయిల కోసమే. సాదాసీదా ఆఫర్ కాదండోయ్.. మతిపోయే ఆఫర్.. అదేంటంటే.. సింగిల్స్ కోసం అద్దెకు గర్ల్ ఫ్రెండ్ ను తీసుకోవచ్చు. ఔను.. మీరు విన్నది అక్షరాలా నిజం. కాకపోతే ఈ ఆఫర్ భారత్లో కాదండి., చైనాలో. ఆ దేశంలో స్ట్రీట్ గర్ల్‌ఫ్రెండ్ ట్రెండ్ ప్రస్తుతం తెగ ఊపందుకుంది. ఆ దేశ యువతులు ఏకంగా వీధుల్లో స్టాళ్లు ఏర్పాటు చేసుకుని మరీ 'లవ్ మీ ఇఫ్ యూ కెన్' అంటున్నారు. ముఖ్యంగా ఇది సింగిల్స్ కుర్రాళ్ల కోసమట. ఇక ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు నెట్టింట వైరల్ అవుతోంది. ఓ చైనా స్థానిక మీడియా నివేదిక ప్రకారం, చైనాలో స్ట్రీట్ గర్ల్‌ఫ్రెండ్ ట్రెండ్ వేగంగా ఊపందుకుందని., ఇందులో సింగిల్స్ కుర్రాళ్లు ఈ ట్రెండ్ కు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారని పేర్కొంది.ఈ ట్రెండ్ లో వారికి ఓ హాగ్, ఒక కిస్.. అంతేకాదండోయ్.. సినిమాకు కూడా వెళ్తున్నారట.. ఈ స్ట్రీట్ గర్ల్ ఫ్రెండ్స్. చైనా దేశంలోని షెన్‌జెన్ నగర వీధుల్లో ఈ స్ట్రీట్ గర్ల్‌ఫ్రెండ్ దందా ఎక్కువగా కనపడుతుంది. ఎవరైనా ఒంటరిగా ఫీల్ అయ్యే సింగిల్ అబ్బాయిలు వారి దగ్గరకు వస్తున్నారని అక్కడి స్థానిక అమ్మాయిలు అంటున్నారు. ఇకపోతే ఈ స్ట్రీట్ గర్ల్ ఫ్రెండ్ సేవలకు కూడా ఛార్జ్ వసూలు చేస్తున్నారు. మరి ఏ సర్వీస్ కు ఎంత ఛార్జ్ చేస్తున్నారో చూస్తే.. మొదటగా ఓ కౌగిలింతకు 1 యువాన్ అంటే.. 11 రూపాయలు, అలాగే ముద్దుకు 10 యువాన్స్ అంటే 110 రూపాయలు.., ఇంకా సినిమా చూడటానికి 15 యువాన్స్ అంటే రూ.150 చెల్లించాలి. అంతేకాదండోయ్.. ఇంటికి తీసుకెళ్లి మరి ఇద్దరూ కలిసి మద్యం సేవించాలంటే.. అందుకు గాను ఏకంగా గంటకు 40 యువాన్స్ అంటే రూ. 461 చెల్లించాలట. దాంతో ఇప్పుడు ఈ చైనా స్ట్రీట్ గర్ల్ ఫ్రెండ్ ప్రపంచమంతా హాట్ టాపిక్ గా మారింది.



# బీహార్‌లో దారుణం..

## 3వ తరగతి బాలుడ్ని తుపాకీతో కాల్చిన నర్సరీ విద్యార్థి



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, జూలై 31: బీహార్‌లో దారుణం జరిగింది. నర్సరీ విద్యార్థి స్కూల్‌లో తుపాకీతో హల్‌చల్ చేశాడు. ఓ విద్యార్థిపై కాల్పులకు తెగబడ్డాడు. చేతికి బుల్లెట్ తగలడంతో హుటాహుటినా పాఠశాల సిబ్బంది ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనతో స్కూల్ యాజమాన్యం షాక్‌కు గురైంది. సుపాల్ జిల్లాలోని సెయింట్ జోన్ బోర్డింగ్ స్కూల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది.ఐదేళ్ల నర్సరీ విద్యార్థి స్కూల్ బ్యాగ్‌లో తుపాకీ తీసుకొచ్చాడు. పాఠశాలకు వచ్చాక.. 3వ తరగతి చదువుతున్న 10 ఏళ్ల బాలుడిపై కాల్పులు జరిపాడు. దీంతో చేతికి బుల్లెట్ తగలడంతో సిబ్బంది వెంటనే ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు.. పాఠశాలకు వచ్చి సంఘటనాస్థలిని పరిశీలించి.. తుపాకీ, బుల్లెట్‌ను స్వాధీనం చేసుకున్నారు. అసలు బాలుడు స్కూల్‌కి తుపాకీ ఎలా తీసుకొచ్చాడన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అంతేకాకుండా స్కూల్ యాజమాన్యం తీరుపై కూడా పోలీసులు మండిపడ్డారు. స్కూల్ ప్రిన్సిపాల్‌ని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఇంత పెద్ద నిర్లక్ష్యం ఎలా జరిగిందంటూ ప్రశ్నిస్తున్నారు. అలాగే కాల్పులు జరిపిన విద్యార్థి తండ్రి కోసం కూడా ఆరా తీస్తున్నారు. మరోవైపు భయాందోళనకు గురైన తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకుని యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థుల బ్యాగులను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పాఠశాలలకు సీనియర్ పోలీసు అధికారి ఆదేశించారు.


## ఈ అక్కకు దండం పెట్టాలె....కొత్త చీర కొనలేదని..కోపంతో భార్య ఏం చేసిందంటే..?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 31: సంతానలేమి కారణంగా భార్యాభర్తల మధ్య విడాకులు తీసుకున్న ఘటనలు అనేకం చూస్తుంటాం. భర్తను కుర్కురే అడిగితే కొనివ్వలేదని భార్య విడాకులు అడిగిన ఘటన కూడా జరిగింది. ఇప్పుడు అలాంటిదే మరో విడాకుల కేసు వెలుగులోకి వచ్చింది. కోరిన చీర కొనివ్వలేదని భర్త నుంచి విడాకులు కోరింది ఓ ఇల్లాలు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో చోటుచేసుకుంది. విషయం కోర్టుకు చేరటంతో పోలీసుల ఆధ్వరంలో ఇరువురికి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. ఆ తర్వాత ఏం జరిగిందో వివరాల్లోకి వెళితే..ఆగ్రాకు చెందిన ఓ జంట 2022లో వివాహం చేసుకున్నారు. ఇంతకాలం వీరి కాపురం సాఫీగానే సాగింది. కానీ, గత 6 నెలలుగా అనేక కారణాలతో ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి, ఈ క్రమంలోనే చీర విషయంలో మొదలైన పోరు తీవ్రస్థాయికి చేరింది. అడిగిన చీర కొనివ్వలేదని భర్తతో వాగ్వాదానికి దిగింది. ఇద్దరి మధ్య మాట మాట పెరిగిపోయింది. ఇంట్లో మొదలైన గొడవ కాస్త వీధికెక్కింది. దీంతో కోపోద్రిక్తులైన భార్య నేరుగా తన భర్తపై ఫిర్యాదుకు సిద్ధపడింది. తనను మానసికంగా హింసించారని ఆరోపిస్తూ పోలీసులను ఆశ్రయించింది. ఆగ్రా పోలీస్ స్టేషన్‌లో భర్తపై ఫిర్యాదు నమోదైంది. దీంతో పోలీసులు భార్యాభర్తలను పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. అనంతరం వారిద్దరినీ ఆరోపణలపై ప్రశ్నించారు. పోలీసుల ఎదుటే ఇద్దరి మధ్య గొడవ మొదలైంది. కౌంటర్ ఛార్జ్ జోరుగా సాగింది. అసలు కారణం తెలుసుకునేందుకు పోలీసులు చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టాయి. ఇక, ఇద్దరిని నచ్చజెప్పేందుకు పోలీసులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దిక్కుతోచని పోలీసులు.. కౌన్సెలింగ్ కోసం సంబంధిత అధికారులకు ఇద్దరినీ తీసుకొచ్చారు. అనంతరం కౌన్సెలింగ్ నిర్వహించారు. వీరి విడాకులకు కారణంగా ఏంటనే విషయం ఆరా తీయగా, చీర విషయంలో తలెత్తిన వివాదం చివరకు కోర్టుకు చేరిందని తేలిపోయింది.



## ఛీ.. ఛీ.! ..కారులో నలుగురు పిల్లల ముందు కరువు జంట సెక్స్.. సీన్ కట్ చేస్తే...?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 31: సాధారణంగా మనకు దగ్గరలో ఏదైనా వెహికిల్ యాక్సిడెంట్ అయితే ఏం చేస్తాం.? ఇదేం పిచ్చి ప్రశ్న అని అనుకుంటున్నారా.. పర్లేదు చెప్పండి.. 'ఏం చేస్తాం.. వెంటనే పరుగు పరుగున యాక్సిడెంట్ స్పాట్‌కు వెళ్లి.. వెహికిల్‌లో ఉన్నవారిని బయటకు తీసి ఫస్ట్ ఎయిడ్ ఇస్తాం'. సరిగ్గా అక్కడ స్థానికులు కూడా మీలాగే రియాక్ట్ అయ్యి.. యాక్సిడెంట్ జరిగిన వెహికిల్‌లో ఉన్నవారిని రక్షించాలని స్పాట్‌కు వెళ్లారు. సదరు వెహికిల్ డోర్ లాగి మరీ.. లోపలున్న వారికి సాయం చేయాలనుకున్నారు.. కట్ చేస్తే.. సీన్ అంతా రివర్సయింది. అక్కడ వారికి కనిపించిన సీన్‌కు దెబ్బకు దడుసుకున్నారు. ఇంతకీ ఏం జరిగిందనుకుంటున్నారా.? వివరాల్లోకెళ్తే.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్‌లో కదులుతున్న కారులో నలుగురు పిల్లల ముందు ఒక యువతి, ఇద్దరు యువకులతో శృంగారం చేస్తుండగా, కారు డివైడర్‌ను ఢీకొట్టింది. ప్రమాదం జరగిన కారులో వారిని రక్షించడానికి స్థానికులు రాగా.. అందులో యువతి, ఇద్దరు యువకులు నగ్నంగా, నలుగురు పిల్లలు కనిపించారు. దీంతో పోలీసులకు సమాచారం అందించగా.. హుటాహుటిన స్పాట్‌కు చేరుకున్నారు. యువతి, ఇద్దరు యువకులు మద్యం మత్తులో ఉండడంతో.. వాళ్లని వైద్య పరీక్షలకు పంపి అనంతరం అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. ఈ ఘటన శనివారం తెల్లారుజామున కాన్పూర్‌లో చోటు చేసుకున్నట్టు తెలుస్తోంది. ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు వరుసపెట్టి కామెంట్స్‌తో హోరెత్తిస్తున్నారు. ఆ యువతి, యువకులు చేసిన పనికి తిట్టిపోస్తున్నారు.



ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/



## చూసి ముర్వాలే

# సినీ నటి లావణ్య ఆరోపణలపై స్పందించిన రాజ్ తరుణ్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 31: తనపై నటి లావణ్య చేసిన ఆరోపణలపై సినీ హీరో రాజ్ తరుణ్ స్పందించాడు. తనపై లావణ్య చేసినవి ఆరోపణలు మాత్రమేనని... కానీ ఎక్కడా ఆధారాలు చూపించలేదన్నారు. లావణ్య తనపై ఆరోపణలు చేసినప్పుడు మీడియా ఆధారాలను ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. తన దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని తెలిపారు. తాను లీగల్‌గా వెళుతున్నానని, తనకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. లావణ్య పెట్టిన ఎఫ్ఐఆర్‌లో గర్భస్రావంపై కేసు ప్రస్తావన ఎందుకు లేదన్నారు. తాను తప్పించుకొని తిరగడం లేదన్నారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు తనకు నోటీసులు ఇచ్చారని, ఆ నోటీసులపై తానూ స్పందించానన్నారు.తానూ మనిషినేనని... అనవసర ఆరోపణలతో తనకూ బాధ ఉంటుందన్నారు. వాళ్లలాగా తాను మీడియా ముందుకు వచ్చి మాట్లాడలేనన్నారు. మన మంచితనాన్ని ఆసరాగా చేసుకొని ఇలా చేస్తే బాధ వేయదా? అన్నారు. ఆ బాధతో ఇన్నాళ్లూ బయటకు రాలేదన్నారు.

07





ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 31: నిహారిక కొణిదెల ట్రెడిషనల్ లుక్‌లో ఫిదా చేసింది. గ్రీన్ కలర్ ఎథ్నిక వేర్‌లో మెగా డాటర్ లుక్‌కి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

## గ్రీన్ కలర్ ఎథ్నిక్ వేర్‌లో నిహారిక స్టన్నింగ్ ఫోజులు..


## ట్రెడిషనల్ లుక్‌లో మెగా డాటర్ ఫిదా



## జాన్వీ కోసం ఎంత ఫుడ్ తెప్పించాడంటే....

## పభాస్ లాగే ఎన్టీఆర్ కూడా?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 31: ఎన్టీఆర్ దేవర సినిమా కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్, జాన్వీ కపూర్ జంటగా ఫుల్ మాస్ కమర్షియల్ గా తెరకెక్కుతున్న సినిమా దేవర. ఇప్పటికే ఈ సినిమా నుంచి మాస్ గ్లింప్స్, ఓ సాంగ్ రిలీజ్ చేసి అంచనాలు పెంచారు. రెండో సాంగ్ త్వరలోనే రిలీజ్ కానుంది. దేవర సినిమా సెప్టెంబర్ 27 రిలీజ్ కాబోతుంది.అయితే దేవర సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. తాజాగా జాన్వీ కపూర్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఓ ఫోటో షేర్ చేసింది. ప్రస్తుతం దేవర సినిమా షూటింగ్ జరుగుతుండగా జాన్వీ కపూర్ ఈ షూటింగ్ లో పాల్గొంది. అయితే లంచ్ బ్రేక్ లో జాన్వీ కోసం స్పెషల్ గా చాలా రకాల ఐటమ్స్ ఫుడ్ తెప్పించారు. ఆ ఫుడ్ అంతా టేబుల్ మీద పెట్టగా జాన్వీ ఫోటో తీసి తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేసి.. దేవర షూటింగ్ అంటే నాకు ఇష్టం అని తెలిపింది.దీంతో జాన్వీ ఫుడ్ పోస్ట్ వైరల్ గా మారగా జాన్వీ కోసం మూవీ యూనిట్ ఇన్ని వెరైటీస్ తెప్పించారా? లేక ఎన్టీఆర్ తెప్పించాడా అని చర్చించుకుంటున్నారు. ప్రభాస్ పెట్టే ఫుడ్ గురించి అందరికి తెలిసిందే. మూవీ టీమ్ లో అందరికి ప్రభాస్ తన ఇంటి నుంచి భారీగా ఫుడ్ తెప్పించి పెడతాడు. చాలా మంది హీరోయిన్స్ ప్రభాస్ పెట్టిన ఫుడ్ గురించి పొగుడుతూ పోస్టులు కూడా చేసారు. ఇప్పుడు ఎన్టీఆర్ కూడా ప్రభాస్ లాగే ఫాలో అవుతున్నాడా అని చర్చించుకుంటున్నారు.




## అతిగా యాంకర్ స్రవంతి అందాల ప్రదర్శన.. పైటను తీసేసి మరీ పచ్చిగా!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 31: టెలివిజన్ రంగంలో ఇప్పుడు లేడీ యాంకర్ల హవా కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో కూడా చాలా మంది అమ్మాయిలు తమదైన రీతిలో సందడి చేస్తున్నారు. అలాంటి వారిలో స్రవంతి చోకారపు ఒకరు. తాజాగా ఈ చిన్నది కొన్ని ఘాటు ఫొటోలను వదిలింది. వాటిపై మీరే లుక్కేయండి!



## తొలిసారి ఘాటుగా హాట్ షో చేసిన సంయుక్త.. ఈ ఫొటోలు చూశారంటే!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 31: గతంలో కంటే ఇప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలోకి వేరే భాషల అమ్మాయిలు చాలా మందే వస్తున్నారు. కానీ, అందులో అతి తక్కువ మంది మాత్రమే ఆరంభంలోనే హైలైట్ అవుతున్నారు. అలాంటి వారిలో మల్లు బ్యూటీ సంయుక్త మీనన్ ఒకరు. ఈ టాలెంటెడ్ హీరోయిన్ వదిలిన పిక్స్ మీరే చూడండి.




## కియారా అద్వానీ బర్త్ డే.. సరికొత్త పోస్టర్‌తో 'గేమ్ ఛేంజర్' స్పెషల్ విషెస్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 31: మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ నటిస్తున్న సినిమా గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే పూర్తి చేసుకుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ మూవీ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాని క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 20 విడుదల చేయనున్నట్లు ఇటీవల నిర్మాత దిల్ రాజు ప్రకటించారు. కాగా.. బుధవారం (జూలై 31) కియారా అద్వానీ పుట్టిన రోజు. 33వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా గేమ్ ఛేంజర్ చిత్ర బృందం ఈ బాలీవుడ్ ముద్దుగుమ్మకి ఓ స్పెషల్ పోస్టర్‌తో పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసింది. ప్రస్తుతం ఈ పోస్టర్ వైరల్‌గా మారింది. ఈ మూవీలో కియారా.. జాబిలమ్మ అనే రోల్‌లో నటిస్తున్నట్లుగా తెలుస్తోంది.'మా జాబిలమ్మ అలియాస్ కియారా అద్వానీకి గేమ్ ఛేంజర్ చిత్ర బృందం తరుపున పుట్టిన రోజు శుభాకాంక్షలు. త్వరలోనే ఆమె మీ అందరి హృదయాలను మంత్రముగ్ధులను చేయనుంది.' అంటూ ట్వీట్ చేసింది.



## బాలీవుడ్ లో ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్..తాజా పిక్ షేర్ చేసిన శర్వరి!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 31: ముంజ్యా సినిమాతో బాలీవుడ్ లో ఓవర్ నైట్ స్టార్ పాపులర్ అయిన బ్యూటీ శర్వరీ. వరు ఆఫర్స్ తో బిజీగా ఉన్న శర్వరీ రీసెంట్ ఫొటోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి...



PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.